




ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 17
సంచిక : 117
పేజీలు : 3
గురువారం, జనవరి 15, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


# దారులన్నీ మేడారం వైపే..

## -మహాజాతరకు సర్వం సిద్ధం

**టీ మీడియా,జనవరి14, ములుగు బ్యూరో**: ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన సమ్మక్క--సారలమ్మ మహా మేడారం జాతర ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. జాతర నిర్వహణ, ఏర్పాట్లపై సచివాలయంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావుతో పాటు అన్ని శాఖల కీలక అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సమ్మక్క--సారలమ్మ తల్లుల దర్శనం కోసం దేశవ్యాప్తంగా అన్ని వర్గాల భక్తులు మేడారానికి తరలివస్తారని తెలిపారు. ఈసారి సుమారు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనాతో అన్ని శాఖలు సమన్వయంతో సమావేశాలు నిర్వహిస్తూ ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమ్మక్క--సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని మంత్రి అన్నారు. అందుకే రూ.260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. ఈ నెల 18న సీఎం రేవంత్ రెడ్డి మేడారానికి వచ్చి నూతన ఆలయాన్ని ప్రారంభించనున్నారని, అదే రోజు అక్కడే క్యాబినెట్ సమావేశం కూడా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆ రోజు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమంతా మేడారానికి తరలివస్తుందని తెలిపారు. భక్తులకు త్వరితగతిన తల్లుల దర్శనం జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. సంప్రదాయ భక్తులు కనీసం మూడు రోజుల పాటు మేడారంలో బస చేస్తారని, వారికి అవసరమైన వసతి, తాగునీరు, శానిటేషన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.రవాణా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్టమైన పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా సామాన్య భక్తులు పెద్ద సంఖ్యలో ఆర్టీసీ బస్సుల్లో వస్తారని, ఆ రూట్లలో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక నిఘా పెంచాలని ఆదేశించారు. ముందస్తు ప్రణాళికతో మేడారం జాతర ఏర్పాట్లు పూర్తయ్యాయని, మరో వెయ్యేళ్ల పాటు నిలిచేలా మేడారం ఆలయం నిర్మించామని మంత్రి సీతక్క తెలిపారు. విస్తరించిన రోడ్లు, ఆధునికంగా రూపుదిద్దుకున్న జంక్షన్లు, ఆదివాసీ చరిత్రను ప్రతిబింబించేలా చేసిన ఏర్పాట్లు జాతర ప్రత్యేకతగా నిలుస్తాయని పేర్కొన్నారు.భక్తుల సౌకర్యార్థం మేడారం జాతర మొబైల్ యాప్, అధికారిక వెబ్‌సైట్, మై మేడారం వాట్సాప్ చాట్‌బాట్ అందుబాటులోకి




తీసుకొచ్చినట్లు తెలిపారు. జాతరకు సంబంధించిన అన్ని కీలక సమాచారం ఈ డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో లభిస్తుందని స్పష్టం చేశారు. యాప్, వెబ్‌సైట్, చాట్‌బాట్‌లలో , రూట్ మ్యాప్‌లు, టాయిలెట్ బ్లాక్‌ల లొకేషన్లు, ,మెడికల్ క్యాంపుల వివరాలు, ,ట్రాఫిక్ అప్‌డేట్స్, ,హెల్ప్‌డెస్క్ నంబర్లు, ,జాతర చరిత్ర, ఫిర్యాదు నమోదు వ్యవస్థ, మిస్సింగ్ పర్సన్ సమాచారం, తాగునీటి వసతులు సహా

మిగతా 3లో

## పోరాటాల స్మరణ-భవిష్యత్తు కార్యాచరణ

2లో









## కమనీయం.. రమణీయం

**-గోదా రంగనాదుల కళ్యాణం**

**టీ మీడియా,జనవరి14,సుల్తానాబాద్:** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని పెరికెగిద్ద హనుమాన్ ఆలయంలో గోదా రంగనాథ స్వామి కల్యాణము వైభవంగా నిర్వహించారు. అర్చకులు కొండపలకల అభిలాష్ స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. అనంతరం ఆలయ చైర్మన్ ఆకుల రామేశ్వర్ రెడ్డి విజయలక్ష్మి దంపతులు గోదారి రంగనాయక స్వామి వారికి ఫుడ్, బియ్యం, నూతన వస్త్రాలు సమర్పించారు.పలువురు మహిళలు గోదా అమ్మవారికి సారే కానుకలు సమర్పించారు. ఆలయ అర్చకులు కొండపక్కల అభిలాష్ స్వామి మాట్లాడుతూ దరువు మాస వ్రత విశిష్టత గురించి ఈ మాసంలో ఆచరించవలసిన తిరుప్పావై వ్రతం గురించి 30 పాశురాల గురించి భక్తులకు వివరించారు, 30 రోజులలో ఒక్కసారైనా పాశురాలను చూస్తే ధర్మబద్ధమైన కోరికలు నెరవేరుతాయి అని అన్నారు, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**-పలువురికి ఆర్థిక సాయం**

**టీ మీడియా,జనవరి14, బోయినపల్లి:** బోయినపల్లి మండలంలో వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన మేకల ప్రవీణ్ గత నాలుగు రోజుల క్రితం ఆర్మీనియా దేశంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసి మృతదేహాన్ని త్వరగ స్వగ్రామానికి రప్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే మండల కేంద్రం చెందిన బొడ్డు పరశురాములు గత వారం క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయంని అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.రత్నంపేటలో గ్రామపంచాయతీలో విధులు నిర్వహించిన పంచాయితీ కార్మికుడు ఎదురుగట్ల మల్లయ్య మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.దేశాయిపల్లి కి చెందిన మాడిశెట్టి రాయమల్లు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,మాజీ డీసీఎంఎస్ చైర్మన్ మధుగంటి సురేందర్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, ఏఎంసి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,సర్పంచులు నల్లమోహన్, బీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, కౌడ గాని వెంకటేష్, జంగం అంజయ్య, సుద్దాల మధు,నాయకులు కొలువుల ప్రవీణ్,సంబ లక్ష్మీ రాజం, మెరుపుల జలంధర్, అనంతుల ఆంజనేయులు, నక్క శ్రీకాంత్,తదితరులు ఉన్నారు.

# పోరాటాల స్మరణ- భవిష్యత్తు కార్యాచరణ

**-18న నూరేళ్ల సిపిఐ సమర సంబురం భాగం**

**-ఖమ్మంలో వంద అడుగుల జెండా ప్రదర్శన**



**టీ మీడియా,జనవరి14, ఖమ్మం :** వందేళ్ల పోరాటాలను మననం చేసుకుని త్యాగాలను స్మరించుకుని భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించే -లక్ష్యంగా ఈనెల 18న సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ జరుగుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. 2024 డిసెంబర్ 26న కాన్పూర్లో ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు జనవరి 18న ఖమ్మంలో జరిగే సభతో ముగుస్తాయని ఈ సందర్భంగా జాతీయ కౌన్సిల్ సమావేశంతో పాటు జాతీయ స్థాయి సెమినార్ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శతాబ్ది ఉత్సవాల ప్రచారంలో భాగంగా బుధవారం వంద అడుగుల సిపిఐ జెండాతో ఖమ్మంలో ప్రదర్శన నిర్వహించారు. బైపాస్ రోడ్డు సిపిఐ కార్యాలయం నుండి ప్రారంభమైన ప్రదర్శన కొత్తబస్టాండ్ మీదుగా రాపర్తి నగర్ ఫ్లైఓవర్ వరకు సాగి అక్కడి నుంచి బైపాస్ రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహం వరకు సాగింది. ప్రదర్శనను ఉద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ లక్ష్యమే ప్రజలకు హక్కుల సాధన, సమానత్వం, -సంక్షేమమని ఆ ఆశయ లక్ష్యంతో వందేళ్లుగా ముందుకు సాగుతుందన్నారు. ఓట్లు, సీట్లు, నోట్లు కమ్యూనిస్టు పార్టీ ఎజెండాలో లేవని ప్రజల పక్షాన ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడటమే లక్ష్యంగా సిపిఐ సుదీర్ఘ ప్రయాణం సాగిందన్నారు. పాలక వర్గాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించిన ప్రతిసారి సిపిఐ ప్రతిఘటించిందని హేమంతరావు గుర్తు చేశారు. వందేళ్ల సుదీర్ఘ పోరాటంలో ప్రజల పక్షాన పోరాడుతూ ఎందరో యోధులు ప్రాణాలను అర్పించారని వారందరికి శతాబ్ది ఉత్సవాల -సందర్భంగా నివాళు లర్పిస్తూ భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్య -పరిరక్షణ కమ్యూనిస్టులతోనే సాధ్యమైందని ఇప్పటి కేంద్ర పాలకులు ప్రజాస్వామ్య మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నారని ప్రజాస్వామ్య పరిరక్షణకు సిపిఐ మరో పోరాటానికి పిలుపునిస్తుందన్నారు. మోడీ పాలనలో దేశం కార్పొరేట్ల కబంద హస్తాల్లో చిక్కుకుందని కార్పొరేట్ల కబంద హస్తాల నుంచి ఈ దేశ సంపదను కాపాడే సత్తా కమ్యూనిస్టులకు మాత్రమే ఉందని హేమంతరావు స్పష్టం చేశారు. ఈనెల 18న ఒక మహోత్సవంలా సిపిఐ శతాబ్ది ఉత్సవాలు సాగనున్నాయని ఆయన తెలిపారు. ప్రతి ఊరు నుంచి ప్రతి ఇంటి నుంచి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు మహాసభకు తరలి వస్తున్నారని తెలిపారు. ఖమ్మంలో మూడు ప్రదేశాల నుంచి ప్రదర్శనలు ప్రారంభమవుతాయని జనసేవాదళ్ కవాతు, కళాకారుల ప్రదర్శన పెవిలియన్ మైదానం నుంచి -మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమవుతుందని హేమంతరావు తెలిపారు. వైరా రోడ్డు నుంచి వచ్చే వాహనాల ద్వారా వచ్చిన వారితో ప్రదర్శన శ్రీశ్రీ విగ్రహం నుంచి సభా స్థలి ఎస్ఆర్అండ్బిజిఎస్ఆర్ కళాశాల మైదానంకు చేరుకుంటుందన్నారు. -రెండవ ప్రదర్శన నయాబజార్ కళాశాల మైదానం నుంచి ప్రారంభమై పాత బస్టాండ్, జెడ్పిసెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా. ఎస్ఆర్ఆండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానంకు చేరుకుంటుందని హేమంతరావు తెలిపారు. ఈ మూడు ప్రదర్శనలకు సిపిఐ అగ్ర నాయకత్వం నేతృత్వం వహిస్తుందన్నారు. ఈ జెండా ప్రదర్శనలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర -సమితి సభ్యులు యర్రా బాబు, నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా, మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగునర్సింహారావు, తోట రామాంజనేయులు, సిహెచ్ సీతామహలక్ష్మి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి -సాంబశివరెడ్డి, ప్రజా సంఘాల బాధ్యులు గాదె లక్ష్మి నారాయణ. నానబాల రామకృష్ణ. ఇటికాల రామకృష్ణ, మద్దోజు శ్రవణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వరదా నర్సింహారావు, బోడా వీరన్న, సైదా, యాకూబ్, నాయకులు నంబూరి శంకర్రావుతదితరులు పాల్గొన్నారు.



## కార్మిక వాడల్లో ఘనంగా భోగి సంబురాలు

**టీ మీడియా,జనవరి14, రామవరం :** భోగి పండుగను పురస్కరించుకుని కార్మిక వాడలు సంబరాలతో మురిసిపోయాయి. బుధఅబశ్రీశ్రీవారం తెల్లవారుజామునే కార్మిక కుటుంబాలు తమ ఇళ్ల ముందు భోగి మంటలు వేసి సంప్రదాయ పద్ధతిలో పండుగను జరుపుకున్నారు. పాత వస్తువులు, ఎండు కట్టెలు, పనికిరాని సామగ్రిని మంటల్లో వేసి, పాతను విడిచిపెట్టి కొత్త జీవనానికి ఆహ్వానం పలికారు. భోగి మంటల చుట్టూ కుటుంబ సభ్యులు, పిల్లలు చేరి ఆనందంగా ఆటపాటలతో పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మహిళలు ఇళ్ల ముందు అందమైన ముగ్గులు వేసి, గొబ్బెమ్మలను ఏర్పాటు చేయగా వాడలంతా పండుగ శోభఅబశ్రీశ్రీతో కళకళలాడాయి. చిన్నారులు కొత్త బట్టలు ధరించి భోగి మంటల వద్ద సందడి చేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పండుగలు ఐక్యతను, పరస్పర స్నేహాన్ని పెంపొందిస్తాయని ఈ సందఅబశ్రీశ్రీర్భంగా కార్మికులు పేర్కొన్నారు.



## యువత క్రీడా స్ఫూర్తితో రాణించాలి

**నవతెలంగాణ-కామేపల్లి**

యువత క్రీడా స్ఫూర్తితో రాణించాలని ఎస్సై శ్రీకాంత్ అన్నారు. మండల పరిధిలోని పింజరమడుగు గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడా పోటీలను నిర్వహించారు. పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో రాణించాలని గెలుపు ఓటములు సహజమని, స్నేహ పూర్వక వాతావరణంలో ఆటలు ఆడాలని తెలిపారు. యువత చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుజ్జర్లపూడి రాంబాబు, పింజరమడుగు గ్రామ సర్పంచ్ గుగులోతు భాష, ఉప సర్పంచ్ ఇంజం నాగభూషణం, సిపిఎం నాయకులు కిన్నెర రామచంద్రయ్య, డేగల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దమ్మలపాటి సత్యం, పాల్గొన్నారు.

## దిశదిన కర్మకు హాజరైన బిఆర్ఎస్ నాయకులు

**టీ మీడియా,జనవరి14, సింగరేణి(కారేపల్లి):**మంగళ్తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పిల్లలమర్రి వెంకటేష్ నాయనమ్మ పిల్లలమర్రి అనసూర్యమ్మ దిశదిన కర్మలు మంగళవారం నిర్వహించగా, పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కొత్త తండా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ దారావత్ మంగీలాల్, తెలంగాణ ఉద్యమకారుడు, మండల నాయకుడు సోమందుల నాగరాజు, గోవింద్ తండా గ్రామ నాయకుడు బర్మావత్ కోటి పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.అనసూర్యమ్మ



సేవలను వారు స్మరించుకొని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై బైరు గోపి చొరవతో పోగొట్టుకున్న సెల్‌ఫోన్ రికవరీ

**టీ మీడియా,జనవరి14, సింగరేణి (కారేపల్లి):** రెండేళ్ల క్రితం పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను కారేపల్లి ఎస్సై బైరు గోపి విజయవంతంగా రికవరీ చేసి బాధితుడికి బుధవారం అందజేశారు.కారేపల్లి మండలం బొక్కలతండాకు చెందిన బానోత్ వెంకటేష్ రెండేళ్ల క్రితం తన ఒప్పో కంపెనీకి చెందిన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఈ మేరకు వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా విచారణ చేపట్టారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా ప్రాంతంలో సెల్‌ఫోన్‌ను గుర్తించి రికవరీ చేసినట్లు ఎస్సై తెలిపారు. అనంతరం ఫోన్‌ను అసలు యజమానికి అప్పగించారు.ఈ రికవరీ ప్రక్రియలో మహిళా కానిస్టేబుల్ భానుశ్రీ సాంకేతిక పరిజ్ఞానంతో కీలక పాత్ర పోషించినట్లు ఎస్సై వెల్లడించారు.

### దారులన్నీ

అన్ని వివరాలు అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. మేడారం మహాజాతరను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.



## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**ప్రజాపాలన ప్రభుత్వంతోనే అభివృద్ధి**

**ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి**

**నవతెలంగాణ-కామేపల్లి**

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు మంగళవారం కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారు లబ్దిదారులకు పంపిణీ చేశారు. తహసీల్దార్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేసేందుకు సంకల్పంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అందుతున్నాయని తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి కళ్యాణ లక్ష్మి భరోసాగా నిలుస్తుందన్నారు. నిరుపేదలు ఆరోగ్య సమస్యతో వేల రూపాయలు చెల్లించి వైద్యం చేసుకుంటున్నారని వారికి బాసటగా నిలిచేందుకు ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల.వీరభద్రం, కొండాయిగూడెం సహకార సొసైటీ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, ఎంపీడీవో రవీందర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పత్తే మహ్మద్, తోటకూరి శివయ్య, కొత్త లింగాల గ్రామ సర్పంచ్ ఇట్టా శ్రీనివాస్, తాళ్ల గూడెం సర్పంచ్ లకావత్ సునీత, బర్లగూడెం సర్పంచ్ కిషన్, వివిధ గ్రామాల సర్పంచ్ లు, వివిద పార్టీల నాయకులు, కార్యకర్తలు అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలో సందడిగా గ్రామీణ క్రీడలు

**బోగిమంటలతో యువత కేరింతలు**

**టీ మీడియా,జనవరి14, సింగరేణి (కారేపల్లి) :** సంక్రాంతి సందర్భంగా పల్లెల్లో గ్రామీణ క్రీడలు సందడిరగా సాగాయి. కారేపల్లి మండలం ఎర్రబోడు, వెంకిట్యాతండా, టేకులగూడెంలో స్త్రీ, పురుషులకు వివిధ పోటీలను నిర్వహించారు. తాడులాగుడు పోటీలు అలరించాయి. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు తమ గ్రామాలల్లో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రముఖ న్యాయవాధి నర్సింగ్ శ్రీనివాసరావు తన తల్లిదండ్రులు జ్ఞాపకార్ధం ఎర్రబోడులో గ్రామీణ క్రీడలు, డాన్స్, ముగ్గుల పోటీలను నిర్వహించారు.వెంకిట్యాతండాలో సర్పంచ్ బానోత్ భూలి, మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్ ఆధ్వర్యంలో యువకులకు వాలిబాల్, తాడులాగుడు పోటీలను నిర్వహించారు. టేకులగూడెంలో సర్పంచ్ గుమ్మడి సందీఫ్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య చేతుల మీదిగా బహుమతులు అందజేశారు.



**బోగిమంటలతో యువత కేరింతలు**

బోగి పండుగను పురష్కరించుకోని బుధవారం తెల్లవారుజామున గ్రామాల్లో బోగి మంటలు వేసి దాని చుట్టు తిరుగుతూ నృత్యా చేశారు. విశ్వనాధపల్లి, వెంకట సాయి నగర్ లో లో సహకుటుంబ సమేత వాట్సప్ గ్రూపు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామీణ క్రీడలతో అలరిస్తున్నారు. 20 కుటుంబాల వారు ఒక్క దగ్గర చేరి పండుగను జరుపుకోవటంతో వారిని గ్రామస్తులు ఆసక్తిగా గమనిస్తున్నారు.



# సాంప్రదాయాలను భావితరాలకు అందించాలి

**మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య**

**టేకులగూడెంలో సంక్రాంతి క్రీడలు**

**టీ మీడియా,జనవరి14, సింగరేణి (కారేపల్లి) :** సాంస్కృతి, సంప్రదాయలను బావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పోటు రంగారావులు అన్నారు. కారేపల్లి మండలం టేకులగూడెంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, పీవైఎల్, పీవోడబ్ల్యు, పీడీఎస్‌యు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు, యువతకు క్రికెట్, వాలీబాల్ తో పాటు పలు రకాల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు.ఈసంధర్భంగా సర్పంచ్ గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన సభలో గుమ్మడి నర్సయ్య, పోటు రంగారావులు



మాట్లాడుతూ తెలుగు పండుగలు మన సాంప్రదాయానికి ప్రతీకలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మన పండుగల యొక్క విశిష్టతను వివరించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలోఉప సర్పంచ్ బిక్కసాని భాస్కర్, ప్రజాసంఘాల నాయకులు చంద్ర అరుణ, గుమ్మడి అనురాధ, గోకినపల్లి లలిత, సత్తిరెడ్డి, కోయ్యాల శ్రీను, బాలు, పృధ్వి, రాకేష్, మోహన్‌రావు, సక్రు, వేములపల్లి వీరన్న, అనసూర్య, రంగ్య, మొగిలి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వార్షికోత్సవం పేరిట వసూళ్లు

**-విద్యాశాఖ అధికారులకు టీడీపీ ఫిర్యాదు**

**టి మీడియా, జనవరి 14, ఇల్లందు:** ఇల్లందు పట్టణంలోని మాంటిసోరి స్కూల్ యాజమాన్యం వార్షికోత్సవ కార్యక్రమం పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసిందని ఆరోపిస్తూ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, తెలుగునాడు విద్యార్థి సమైక్య నాయకులు సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, దాసరి గోపాల కృష్ణ విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 2న నిర్వహించిన వార్షికోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఒక్కో విద్యార్థి నుంచి వెయ్యి నుంచి రెండు వేల రూపాయల వరకు వసూలు చేసి సుమారు రూ.20 లక్షల 30 లక్షల వరకు సమీకరించినట్లు వారు పేర్కొన్నారు.కార్యక్రమాల్లో పాల్గొనాలంటే తప్పనిసరిగా డబ్బులు చెల్లించాలంటూ ఆదేశాలు జారీ చేసి, కాస్ట్యూమ్స్, డాన్స్ కొరియోగ్రఫీ, ఇతర



ఖర్చుల పేరుతో పెద్ద మొత్తంలో వసూళ్లు చేశారని, అలాగే ఇచ్చిన కాస్ట్యూమ్స్ కూడా వెనక్కి తీసుకున్నారు. మానసికంగా వేధించిన ఘటనలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. సాయంత్రం నాలుగు గంటలకు మొదలైన వార్షికోత్సవ కార్యక్రమం అర్ధరాత్రి ఒంటిగంట వరకు నిర్వహించి పిల్లలకు తల్లిదండ్రులకు చలిలో ఎలాంటి సదుపాయాలు కల్పించకుండా మొక్కుబడిగా లడ్డు మిక్చర్ పొట్లాలు పంచడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ చర్యలు ప్రభుత్వ విద్యా నిబంధనలకు విరుద్ధమని, ఇదే పాఠశాల గతంలోనూ ఇలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు సమాచారం ఉందని తెలిపారు. ఈ ఘటనపై తక్షణ విచారణ చేపట్టి సంబంధిత పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి అక్రమ వసూళ్లు జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే పాఠశాల గుర్తింపును కూడా పరిశీలించాలని కోరుతూ టీడీపీ, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు.